క్లుప్తంగా

నేడు ట్రై సైకిళ్ల పంపిణీ

జమ్మలమడుగు : ముద్దనూరు రోడ్డులో ఉన్న పతంగే రామన్నరావు ఉన్నతపాఠశాల క్రీడా ప్రాంగణంలో గురువారం ఉదయం నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన వికలాంగులకు ట్రై సైకిళ్లను కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి పంపిణీ చేయనున్నట్లు వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు వి.హృషికేశవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మలు హాజరవుతారన్నారు. కార్యకర్తలు, నాయకులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

రేషన్ పంపిణీలో వలంటీర్లదే కీలక పాత్ర

ఎర్రగుంట్ల : రేషన్‌ను ఇంటింటికీ పంపిణీ చేయడంలో వలింటీర్లు కీలక పాత్ర పోషించాలని తహసీల్దార్ ఎ. నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం ఎంపీడీఓ సభా భవనంలో పట్టణ పరిధిలోని వలంటీర్లతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. డిశంబర్ 1వ తేదీన ఇంటింటికీ రేషన్ పంపిణీ కోసం వస్తున్న వాహనం వెంట వలంటీర్లు ఉండి కార్డు దారులకు కచ్చితంగా రేషన్ అందించే బాధ్యత తీసుకోవాలన్నారు. వలంటీర్లు వారికి కేటాయించిన ఏరియాల్లో వాహనంను పలు చోట్ల నిలుపుదల చేసే చెక్ పాయింట్లను వలంటీర్లు నిర్ణయించాలన్నారు. వాహనం వెంట వలంటీర్లు ఉండి కార్డుదారులకు రేషన్ అందించాలన్నారు.

కమలాపురం నగర కమిషనర్‌గా రాముడు


బాధ్యతలు స్వీకరిస్తున్న రాముడు

కమలాపురం : నగర పంచాయతీ నూతన కమిషనర్‌గా డి.రాముడు బుధవారం స్థానిక కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కడప కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న ఆయన బదిలీపై కమలాపురం నగర కమిషన్‌గా వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి, నగర పంచాయతీ పాలక వర్గం సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. అలాగే సకాలంలో ప్రజలు పన్నులు చెల్లించి నగర అభివృద్ధికి కృషి చేయాలన్నారు.

అక్సా మసీదుకు శ్లాబు కడ్డీలు అందజేత


అక్సా మసీదుకు శ్లాబు కడ్డీలు ఇస్తున్న నరేన్ రామాంజులరెడ్డి

కమలాపురం : పట్టణంలోని రైల్వే గేటు సమీపంలో ఉన్న అక్సా మసీదు నిర్మాణం కోసం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తనయుడు, సీకే దిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి రూ.70 వేలు విలువజేసే శ్లాబు కడ్డీలు వితరణ చేశారు. అక్సా మసీదులో మదరసా నిర్మాణం కోసం శ్లాబు కడ్డీలు కావాలని మసీదుకు సంబంధించిన ముతవల్లీలు అడగడంతో ఆయన బుధవారం కడ్డీలు వితరణ చేశారు. దీంతో వారు నరేన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు ఇస్మాయిల్, జావీద్, గౌస్‌మోద్దీన్, షావలి, స్థానిక, మండల నాయకులు పాల్గొన్నారు.

వంట సామగ్రి పంపిణీ

చెన్నూరు : స్థానిక దళితవాడలోని ఎంపీపీ పాఠశాలలో జగనన్న గోరుముద్ద వంట సామగ్రిని బుధవారం పాఠశాల చైర్మన్ రాజేశ్వరి వంట ఏజెన్సీలకు అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు వంట ఏజెన్సీలు వంట సామగ్రిని ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తూ వంట చేయాలన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు.

బోధన, అభ్యసనపై దృష్టి సారించండి


మాట్లాడుతున్న సమగ్ర శిక్ష సీఎంఓ కేశవరెడ్డి

వేంపల్లె : బోధన, అభ్యసనపై ఉపాధ్యాయులు దృష్టి సారించాలని సమగ్ర శిక్ష సీఎంఓ కేశవరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయులు కచ్చితంగా హాజరై అజెండాలో ఉన్న అంశాలను తెలుసుకోవాలన్నారు. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన, అభ్యసన కార్యక్రమాలపై హెడ్మాస్టర్లు నిరంతరం దృష్టి సారించాలన్నారు. అభ్యసన స్థాయికి దిగువన ఉన్న విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. దిగువన ఉన్న విద్యార్థులను అందరి మాదిరిగా సమానంగా చదవడం, రాయడం వంటి వాటిని తీర్చిదిద్దే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-2 స్టాలిన్ ఐజాక్, హెడ్మాస్టర్లు, డీఆర్పీ శ్రీనివాసులు, పీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ కలలుగన్న స్వరాజ్యమే లక్ష్యంగా పాలన

కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి


ముతుకూరులో గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, తదితరులు

వేంపల్లె : గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని ముతుకూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయం, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చి దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. గత టీడీపీ హయాంలో జన్మభూమి కమిటీలతో పాలనను భ్రష్టు పట్టించారని.. ప్రస్తుతం టీడీపీ నేతలు వలంటీర్ల వ్యవస్థపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కుల, మతాలకతీతంగా ప్రభుత్వ పథకాలన్ని అర్హులైన పేదలందరికి అందాలనే సదాశయంతో సీఎం జగనన్న వలంటీర్ల వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకపోతున్నారని టీడీపీ నేతలు తమ ఉనికి చాటుకునేందుకు నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అంతేకాక గ్రామాల్లోని ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యం అందాలనే లక్ష్యంతో వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశారన్నారు. జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, సర్పంచ్‌లు ఆర్.శ్రీనివాసులు, గంగాదేవి, ఎంపీటీసీ చంద్రఓబుళరెడ్డి, మాజీ సర్పంచ్ మున్నేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు రుద్రభాస్కర్‌రెడ్డి, చంద్ర గోపాల్‌రెడ్డి, సోమశేఖరరెడ్డి, మస్తాన్‌రెడ్డి, పెద్ద రామిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల అవసరాలను తీర్చడమే జగనన్న ధ్యేయం


శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లె : రాష్ట్రంలోని ప్రజల అవసరాలను తీర్చడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన మండల కాంప్లెక్స్ భవనాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఎన్‌టీ రామారావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మండల కేంద్రానికి దాదాపు 2 కిలోమీటర్ల దూరంలో తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాలను నిర్మించారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రజలకు ఏ చిన్న అవసరమొచ్చినా కార్యాలయానికి వెళ్లి పనులు చేయించుకోవాల్సి ఉండేది. వీరపునాయునిపల్లె మండలలో తహసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం ప్రజలకు అందుబాటులో నిర్మించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే భవన నిర్మాణ పనులు చేపట్టేందుకు నిధులు మంజూరు చేశారన్నారు. అనంతరం రూ.40 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి, సర్పంచు మణికంట, ఎంపీటీసీ రాఘవ యాదవ్, మాజీ సర్పంచు రవీంద్రనాథ్‌రెడ్డి, తహసీల్దార్ విజయకుమారి, మండల అభివృద్ధి అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

రేపు చర్మవ్యాధుల వైద్య నిపుణురాలు రాక

పులివెందుల : పట్టణంలోని స్థానిక భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(గంగిరెడ్డి ఆసుపత్రి)లో శుక్రవారం ప్రముఖ చర్మ వ్యాధుల వైద్య నిపుణురాలు డాక్టర్ ఎస్.సౌజన్య సోరియాసిస్, తామర, గజ్జి, ఫంగస్ ఇన్‌ఫెక్షన్, మొటిమలు, బెదులు, దద్దుర్లు, చుండ్రు, బొల్లి, పెదాలు, నోట్లో పొక్కులు, సలిపిరి, తల్లి(అమ్మవారు), సభ్యం (శోభి), మాగురు (మంగు), అలర్జీ, ఆనెలు, కాళ్ల పగులుట, పులిపిర్లు, పేను కొరుకుట, జుట్టు రాలుట, గోర్లు పుచ్చుట, ముఖం మీద మచ్చలు, చర్మంపై టీబీ, మచ్చలు, కుష్టు, ఇతర చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 99631 70177, 08568286189 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

పులివెందుల టౌన్ : సమాజంలో ఎయిడ్స్ మహమ్మారి వ్యాప్తి చెందకుండా ఉండాలంటే యువత వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని ఐసీటీసీ కౌన్సిలర్ వెంకటసుబ్బయ్య, డీఎస్ఆర్సీ కౌన్సిలర్ బాదల్‌వల్లిలు తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు సమక్షంలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధీర, పీఆర్ఓ బాలనారాయణరెడ్డి, రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ శ్రీసీత, ఎన్ఎస్ఎస్ పీఓ శ్రీనివాసరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సీడీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ ఏసురత్నం నగదు బహుమతులను ప్రదానం చేశారు.

వేంపల్లె : హెచ్ఐవీ సోకకుండా బాధ్యతగా ఉండి అప్రమత్తంగా ఉండాలని రెడ్ రిబ్బన్ క్లబ్ కౌన్సిలర్ ఆంజనేయులు తెలిపారు. బుధవారం స్థానిక వైఎస్సార్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వైస్ ప్రిన్సిపాల్ నాగేంద్ర అధ్యక్షతన హెచ్ఐవీపట్ల అవగాహన సదస్సును వారు నిర్వహించి మాట్లాడారు. హెచ్ఐవీ సోకిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. అనంతరం రెడ్ రిబ్బన్ క్లబ్ కో ఆర్డినేటర్ డాక్టర్ సుధాకర్ మాట్లాడుతూ హెచ్ఐవీ వైరస్ మొదట ఎక్కడ నుంచి సంక్రమించింది.. అనేదాని గురించి వివరించారు. ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఓబుళరెడ్డి మాట్లాడుతూ ఎయిడ్స్ గురించి మన చుట్టూ ఉన్నటువంటి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఎం దేవి, డాక్టర్ సతీష్, అధ్యాపక, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన గౌరిదేవి కార్తీక మహోత్సవాలు


అమ్మవారి నిమజ్జన ఊరేగింపు


వేంపల్లె : స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీగౌరిదేవి ఆలయ 17వ కార్తీక మహోత్సవాలు ఘనంగా ముగిశాయి. బుధవారం గౌరిదేవి అమ్మవారు పసుపు ప్రతిమను ప్రత్యేకంగా అలంకరించి మహిళలందరూ భక్తిశ్రద్ధలతో పాపాఘ్ని నదిలో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఎస్.ప్రసాద్ శర్మ, సత్యనారాయణ శర్మలు గౌరిదేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో బలిజ సంఘం అధ్యక్షుడు నంబూరు కుళ్లాయప్ప, కటిక చంద్రశేఖర, ఉపాధ్యక్షుడు ఎద్దుల రామచంద్ర, యడాల రామ, పాలక మండలి సభ్యులు, మహిళలు, భక్తులు, బలిజ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట


విగ్రహాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి : మండలంలోని గుర్రాలచింతపల్లెలో నూతనంగా ఏర్పాటు చేసిన అపిత కుచాంబ సమేత అరుణాచలేశ్వరస్వామి నూతన ఆలయ ప్రతిష్ట ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మహిళా కమిషన్ మెంబర్ గజ్జల వెంకటలక్ష్మి అహ్వానం మేరకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, కడప నగర మేయర్ సురేష్‌బాబులు కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితులు, ఆలయ నిర్వాహకులు వారిని పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గౌరిశంకర్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, రామాంజనేయరెడ్డి, బ్రహ్మంరెడ్డి పాల్గొన్నారు.

అమ్మవారిని దర్శించుకున్న ఏపీఎస్ ఆర్‌టీసీ చైర్మన్


అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి

వల్లూరు : మండలంలోని పెద్దపుత్తలో వెలసిన గౌర మ్మ మాతను తిరుణాలను పురస్కరించుకుని ఏపీఎస్ ఆర్‌టీసీ రాష్ట్ర చైర్మన్ అబ్బిరెడ్డి మల్లికార్జునరెడ్డి బుధవారం దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో స్థానిక నేతలు వెంకట్రామిరెడ్డి, లోకేశ్వర్‌రెడ్డి, వీరరాఘవరెడ్డి, ము నీంద్రారెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రణాళికలతో సంస్థల బలోపేతం

వల్లూరు : సరైన ప్రణాళికల ద్వారా గ్రామ సంఘం, మండల సమాఖ్య సంస్థల బలోపేత సాధ్యమవుతుందని ఏపీఎం శైలజ తెలిపారు. స్థానిక మండల సమాఖ్య కార్యాలయంలో గ్రా మ సంఘాలకు విజన్ బిల్డింగ్‌పై నిర్వహిస్తున్న 4 రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బు ధవారం జరిగిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రాబోవు 5 సంవత్సరాల్లో ఆర్థికంగా, సమాజికంగా సంస్థల బలోపేతానికి ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం వుందన్నారు. బాల్య వివాహాలను అరికట్టడం, పిల్లలకు మంచి విద్యను అందించడం, సంస్థల ఆదాయాన్ని పెంపొందించడం మొదలైన అంశాలను గురించి వివరించారు. కార్యక్రమంలో సీసీలు, మండల సమాఖ్య ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

'ఆడుదాం.. ఆంధ్రా'ను విజయవంతం చేద్దాం


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అందుకు కావాల్సిన టీములను కూడా సిద్ధం చేయాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రీడలను ప్రోత్సహిస్తూ ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమం ద్వారా ఎన్నో రకాల క్రీడలను ఆడేందుకు క్రీడాకారులను సిద్ధం చేస్తున్నారన్నారు. డిసెంబర్ 15వ తేదీనుంచి ప్రారంభమై 45 రోజులపాటు జరిగే ఆడుదాం.. ఆంధ్రా కార్యక్రమాన్ని మంచి జట్లను తయారు చేసి గుర్తింపు తీసుకరావాలన్నారు. ఇందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న పనులన్ని సకాలంలో పూర్తి చేయాలన్నారు. పులివెందుల మోడల్ టౌన్‌లో భాగంగా సెంట్రల్ బోలే వార్డు పనులు చురుగ్గా సాగుతున్నాయని.. ఈ పనులన్ని అనుకున్న సమయానికి పూర్తి చేయాలన్నారు. అలాగే సీసీ రోడ్ల నిర్మాణం, యూజీడీ, అక్కడక్కడా మిగిలిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. రోడ్డు వెడల్పు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ హాఫీజ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఆముదం సాగుతో లాభాలు


లింగాయపల్లెలో నిర్వహించిన క్షేత్ర దినోత్సవంలో రైతులకు సూచనలు ఇస్తున్న శాస్త్రవేత్తలు

వల్లూరు : వర్షాధార పంటగా ఆముదం పంటను సాగు చేయడం ద్వారా రైతులు లాభం పొందవచ్చునని ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త ఏ.వీరయ్య తెలిపారు. ఊటుకూరు కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా అనంతపురం జిల్లాలోని రేకులకుంట వ్యవసాయ పరిశోధనా స్థానం అఖిల భారత ఆముదం సమన్వయ సంస్థలో చేపట్టిన నెట్‌వర్క్ ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శన ద్వారా ఆముదంలో ఐసీహెచ్- 5 విత్తనం, సమగ్ర యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా వల్లూరు మండలలోని లింగాయపల్లె గ్రామంలో రైతు మాధవరెడ్డి సాగు చేసిన ఆముదం పంటలో బుదవారం క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆముదం పంట ముఖ్యమైన ప్రత్యామ్నాయ పంట అని పేర్కొన్నారు. అపరాలు, వేరుశనగ, చిరుధాన్య పంటలలో అంతర పంటగా వేసుకోవడంతో పాటు విత్తనం నుంచి కోత వరకు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన అధిక దిగుబడులు పొందవచ్చునన్నారు. రేకులకుంట వ్యవసాయ పరిశోధనా సంస్థ అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త సహదేవ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడి నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు ఆముదం పంట సాగుకు అనువైనవని, పంట విత్తనం నుండి కోత వరకు యాంత్రీకరణతో అధిక ఆదాయం పొందవచ్చన్నారు. అఖిల భారత ఆముదం సమన్వయ సంస్థ శాస్త్రవేత్త దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఐసీహెచ్-5 అనే హైబ్రిడ్ రకం 90 రోజుల పంట అని, వర్షాధారంగా ఎకరాకు 6 నుండి 8 క్వింటాళ్ల దిగుబడిని ఇస్తుందని తెలిపారు. సేద్యవిభాగం శాస్త్రవేత్త పవన్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఆముదం పరిశ్రమలకు ఉపయోగపడే వాణిజ్య పంటయని, మార్కెట్ ధరలు ఎప్పుడూ హెచ్చుగా వుంటాయన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సాయి జ్యోతి మాట్లాడుతూ రైతులు వేరుశనగ, శనగ, మినుము వంటి పంటలకు ప్రత్యామ్నాయ పంటగా ఆముదం పంట సాగుపై దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో సేద్య విభాగం శాస్త్రవేత్త కే సాయిమహేశ్వరి, ఏఈవో మౌనిక, రైతులు పాల్గొన్నారు.

కష్ట కాలంలో కూడా కేసీ కెనాల్‌కు నీరు


ఆదినిమ్మాయపల్లె ఆనకట్టను పరిశీలిస్తున్న ఎస్ఈ రెడ్డిశేఖర్‌రెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి

వల్లూరు : రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల్లో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో కూడా మన రాష్ట్రంలో వీలైనంత వరకు పంటల సాగుకు సాగు నీటిని అందించడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని రాష్ట్ర ఉద్యాన శాఖ సలహాదారు సంబటూరు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. కేసీ కెనాల్ ఎస్ఈ రెడ్డిశేఖర్‌రెడ్డి, డిఈ బ్రహ్మానందరెడ్డితో కలిసి ఆయన బుధవారం ఆదినిమ్మాయపల్లె ఆనకట్టను పరిశీలించి మాట్లాడారు. ఎంపీ అవినాష్‌రెడ్డి, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డిలు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ కేసీ కెనాల్‌కు నీటిని విడుదల చేయించడంలో పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారన్నారు. సుమారు 55 వేల ఎకరాల్లో సాగు చేసిన జొన్న, ప్రత్తి, మిరప, మినుము, మొక్కజొన్న, శనగ పంటలకు రాజోళి నుండి నీటిని అందించడం జరుగుతోందన్నారు. చివరి ఆయకట్టు కింద వున్న చాపాడు, మైదుకూరు ఛానల్, ఏటూరు, కొండపేట ఛానల్‌కు, చెముళ్లపల్లె చెరువుతో బాటు దుంపలగట్టు చెరువు వరకు పంటలను కాపాడుకోవడానికి నీటిని అందిస్తున్నామన్నారు. మైలవరం ఉత్తర కాలువ ద్వారా జూన్ 1వ తేదీ నుంచి నొస్సం, టంగుటూరు, పెద్దపసుపుల, దేవగుడి, వెలవలి, గోపవరం బ్రాంచ్ కెనాల్‌ల కింద 47 వేల ఎకరాలకు నీటిని అందిస్తున్నామన్నారు. కష్ట కాలంలో ప్రతిపక్షాలు రైతులతో రాజకీయం చేయడం మానుకోవాలని ఆయన హితవు పలికారు.

వైఎస్సార్‌సీపీ జెండాను తగలబెట్టిన దుండగులు


గొరిగెనూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ జెండాను తగలబెట్టిన దృశ్యం

జమ్మలమడుగు రూరల్ : జమ్మలమడుగు మండల పరిధిలోని గొరిగెనూరులో కొంతమంది దుండగులు వైఎస్సార్‌సీపీ జెండాను తగలబెట్టారు. పట్టణ ఎస్ఐ సుబ్బారావు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 27వ తేదీ ఆంధ్రప్రదేశ్‌కు జగనన్న ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని నిర్వహించి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. 28వ తేదీ రాత్రి సమయంలో అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు నవీన్‌కుమార్‌రెడ్డి దగ్ధం చేసినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ వైఎస్సార్‌సీపీ గ్రామ నాయకుడు బొనం సురేష్ కుమార్ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. కాగా ఈనెల 21వ తేదీన కూడా ఇదే కార్యక్రమం నిర్వహించి వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. 25వ తేదీ రాత్రి జెండాను తగలబెట్టినట్లు గ్రామ నాయకులు పేర్కొంటున్నారు. బుధవారం డీఎస్పీ నాగరాజు, సీఐ కరుణాకర్ గొరిగెనూరు గ్రామానికి వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.

సంక్షేమం, అభివృద్ధితోనే మెరుగైన పాలన


ఎర్రగుంట్ల : జెండాను అవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : సంక్షేమం, అభివృద్ధిలు ప్రధాన అజెండాగా తీసుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా పరిపాలన చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని పోట్లదుర్తి గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు, మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. పోట్లదుర్తి గ్రామంలో బ్రదర్స్ ఉన్నా ఏ ప్రయోజనం లేదన్నారు. అభివృద్ధి వారి వరకు మాత్రమే జరిగిందని, గ్రామంలో ప్రజలకు కనీస సౌకర్యాల అభివృద్ధి జరగలేదన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య, ఎంపీటీసీ సభ్యులు రమణారెడ్డి, ఏపీ ఉమెన్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వెంకటసునీత, ఎంపీడీఓ రంతుల్లయ్య, సింగిల్ విండో ప్రెసిడెంట్ పుల్లారెడ్డి, పార్టీ జిల్లా కార్యదర్శి వీర భాస్కర్‌రెడ్డి, సుధార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎర్రగుంట్ల పట్టణ పరిధిలోని 14, 15వ వార్డులలో జరిగిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి పాల్గొన్న పార్టీ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు హేమలత, ఎరికలరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు డి.సూర్యనారాయణరెడ్డి, 14వ వార్డు ఇన్‌చార్జి షాహిద్, 15వ వార్డు ఇన్‌చార్జి రాజవర్ధన్‌రెడ్డి, పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డి, కమిషనర్ పి.జగన్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : రాష్ట్రంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల సారథిగా నిలిచారని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక ఉలిమెల్ల సచివాలయం వద్ద «ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే» కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరు మళ్లీ సీఎం వైఎస్ జగన్ ముఖ్యమంత్రి కావాలని కోరుతున్నారన్నారు. గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు అవుతున్న తీరును ప్రజలకు వివరించాలన్నారు. రూ.27 కోట్లకు సంబంధించిన సంక్షేమ పథకాల హోర్డింగ్‌ను ఆయన ఆవిష్కరించి అనంతరం ఉలిమెల్ల గ్రామంలో ఏర్పాటు చేసిన జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్, సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాలు గంగాధరరెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి పార్నపల్లె కిశోర్, కౌన్సిలర్లు పద్మావతి, శ్రీనివాసరెడ్డి, గంగా లక్ష్మి, రవి, మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వీఎన్‌పల్లె : ఉరుటూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి

వేములలో..

వేముల : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో గ్రామాల్లో 80 శాతం కుటుంబాలకు లబ్ధి చేకూరిందని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, ఎంపీపీ చల్లా గంగాదేవిలు తెలిపారు. బుధవారం మండలంలోని వి.కొత్తపల్లె సచివాలయంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వలంటీర్ల వ్యవస్థను ప్రవేశపెట్టి వృద్ధులకు, వికలాంగులకు ప్రతినెలా 1వ తేదీన పింఛన్ అందించడంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఆదర్శంగా నిలిచారన్నారు. సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల వద్దకే పాలన తీసుకొచ్చారన్నారు. అనంతరం వలంటీర్లకు సర్వే కిట్లను పంపిణీ చేసి గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, లీలావతమ్మ, సర్పంచ్ గంగరాజు, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరు సచివాలయం-1లో బుధవారం మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. వలంటీర్లు, గృహ సారథులు, సచవాలయ కన్వీనర్లు సంయుక్తంగా సచివాలయ పరిధిలోని ప్రతి గడపకు వెళ్లి ఆంధ్రప్రదేశ్‌కు జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలని వివరించే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. చంద్రబాబు పాలనకు, జగన్‌మోహన్‌రెడ్డి పాలనకు ఉన్న తేడా గురించి తెలియజేయడంతో పాటు వారి అభిప్రాయాన్ని సేకరించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాలకు సంబంధించి బోర్డును ఆయన ఆవిష్కరించి పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పరిశీలకుడు రాజుపాలెం జగన్‌రెడ్డి, కమలాపురం మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ గంగిరెడ్డి, సర్పంచు డోలు లక్ష్మీదేవి, ఎంపీటీసీ లక్ష్మిరామాంజనమ్మ, స్థానిక నాయకులు వెంకటరామిరెడ్డి, సురేష్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రశేఖర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : మండలంలోని 5వ సచివాలయ పరిధిలో నిర్వహించిన ఆంధ్రాకు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, ఏపీఐఐసీ డైరెక్టర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు పాల్గొని మాట్లాడారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును వారు ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో రూ.34.34కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏఓ సోమశేఖరరెడ్డి, హజ్‌హౌస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మునీర్, ఎంపీటీసీ హబీబుల్లా, వార్డు మెంబర్ సురేంద్ర, సచివాలయ కన్వీనర్ వెంకటరాజు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

కొండాపురంలో..

కొండాపురం : గ్రామాల్లో కులం, పార్టీలు మతాలు చూడకుండా అర్హత ఉంటే చాలు ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని ఆశీర్వదించాలని మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని చౌటిపల్లె గ్రామంలో ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు రామలింగేశ్వర్‌రెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, సుబ్బారెడ్డి, సంతోష్ కుమార్‌రెడ్డి, బైసాని శ్రీకాంత్, వలంటీర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

కమలాపురంలో..

కమలాపురం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్ని కేవలం రెండేళ్లలో నెరవేర్చిన ఘనత ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని సీకేదిన్నె జడ్పీటీసీ నరేన్ రామాంజులరెడ్డి తెలిపారు. బుధవారం జంబాపురం సచివాలయం పరిధిలో నిర్వహించిన ఏపీకి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సచివాలయ పరిధిలో రూ.20.43 కోట్ల మేరకు సంక్షేమ, అభివృద్ధి పనులు చేశామన్నారు. అనంతరం సంక్షేమ పథకాల బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్టేట్ హార్టికల్చర్ అడ్వైజర్ సంబటూరు ప్రసాద్ రెడ్డి, మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీసీబీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాళెం సుబ్బారెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ పుల్లారెడ్డి, ఎంపీపీ భాస్కర్, సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీటీసీ మల్లికార్జునరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రమణారెడ్డి, ఆంజనేయరెడ్డి, గంగిరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.